జనగణం

గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడవాడలా వేడుకగా జరిగాయి.
ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు విద్యాసంస్థలు, వాణిజ్య సముదాయాలు, బస్తీలు, కాలనీల్లో జాతీయ జెండాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.
కార్యక్రమాల్లో నాయకులు, అధికారులతో పాటు పెద్దాచిన్నా పాల్గొని సందడి చేశారు.


నాంపల్లి: హెచ్ఆర్సీలో జెండా వందనం చేస్తున్న కార్యదర్శి డీఆర్ గార్గ్


అబిడ్స్: మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా జీహెచ్ఎంసీ బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకుంటున్న జయప్రకాశ్


సుల్తాన్‌బజార్: సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో..


కోట్ల అలీజా వద్ద చిన్నారులతో నాయకులు..


అబిడ్స్: హైదరాబాద్ డీఈఓ కార్యాలయంలో డీఈఓ రోహిణి తదితరులు




నాంపల్లి: పెన్షన్ ఆఫీస్ చౌరస్తాలో ఎమ్మెల్యే దానం నాగేందర్


చార్మినార్: మదీనా మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ


అబిడ్స్: దూల్‌పేట్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద..


జియాగూడ: పురానాపూల్‌లో సంఘ సేవకుడు రాజేందర్ పర్షాద్ జైస్వాల్..


జియాగూడ: ఎంఎస్ఎస్‌లో జెండా ఎగురవేసిన కార్పొరేటర్ దర్శన్ తదితరులు


జియాగూడ: దుర్గానగర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి తదితరులు


జియాగూడ: ఇమాంపురాలో ఎన్‌బీఎస్ అధ్యక్షుడు మదిర సత్యనారాయణ..


చాంద్రాయణగుట్ట: ఉప్పుగూడలో కార్పొరేటర్ ఫహద్, సతీశ్


చాంద్రాయణగుట్ట: శంషీర్‌గంజ్‌లో బీజేపీ నాయకుడు ఉదయ్ కిరణ్‌రెడ్డి తదితరులు



జియాగూడ: జియాగూడ కేటీఎస్‌లో..


జియాగూడ: కార్వాన్ సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో..


లంగర్‌హౌస్: బాపూఘాట్‌లో..


గోల్కొండ: గోల్కొండ కోట వద్ద కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్


గోల్కొండ: మెహిదీపట్నంలో నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్


యాకుత్‌పురా: యాకుత్‌పురాలో ఎమ్మెల్యే జఫర్ హుస్సేన్ మేరాజ్


గన్‌ఫౌండ్రీ: తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో..


సుల్తాన్‌బజార్: తెలంగాణ వైద్య విధాన పరిషత్ కార్యాలయం వద్ద..


మీర్‌చౌక్ ఏసీపీ వెంకటేశ్వర్‌రావు తదితరులు


యాకుత్‌పురా: సెట్విన్‌లో జెండా ఎగురవేసిన ఎండీ వేణుగోపాల్ రావు


వివేకానందనగర్‌లో..


లంగర్‌హౌస్: శిశుమందిర్ పాఠశాలలో..


మాసాబ్‌ట్యాంకులోని ఖులీ ఖుతుబ్ షా పాలిటెక్నిక్ కళాశాలలో ..


అబిడ్స్: జెండా వందనం చేస్తున్న టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ హుస్సేన్


అబిడ్స్: గణతంత్ర వేడుకల్లో వాటర్‌బోర్డు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్


భారత నవయుగ సమాజ్ ఆధ్వర్యంలో..


నాంపల్లి: డీ క్లాస్ క్వార్టర్స్‌లో సీఐ టంగుటూరి రాంబాబు


ఇసామియాబజార్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విజయ్‌కుమార్, బీజేపీ నాయకులు


సుల్తాన్‌బజార్: జాతీయ జెండా ఎగురవేస్తున్న బీజేపీ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ తదితరులు


యాకుత్‌పురా: సరస్వతీనగర్‌లో విహెచ్‌పీ అధ్యక్షులు విశాల్ ప్రసాద్


ఫలక్‌నుమా సీఐ రాఘవేంద్ర, బీజేపీ నాయకులు


టోలిచౌకి: అనురాగ్ హ్యూమన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో...


అబిడ్స్: మంగళ్‌హాట్ శ్రీ వైష్ణవి వనస్థలి పాఠశాలలో..


అబిడ్స్: కట్టెలమండి బీజేపీ కార్యాలయంలో..


అబిడ్స్: ధూల్‌పేట్‌లో గోషామహల్ బీజేవైఎం కన్వీనర్..

అబిడ్స్: ఝాన్సీబాయిగా గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని

అంబేడ్కర్ సేవలు మరువలేనివి

విజయనగర్‌కాలనీ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలు మరువలేనివని విలేకరులు, విద్యావేత్తలు కొనియాడారు. ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ మెమోరియల్ మూమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విజయనగర్‌కాలనీలో 'సేవ్ కానిస్టిట్యూషన్, సేవ్ డెమోక్రసీ, సేవ్ ఇండియా' పేరిట రాజ్యాంగ ప్రాధాన్యాన్ని వివరిస్తూ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారు మాట్లాడుతూ.... మహోన్నతమైన రాజ్యాంగాన్ని మనకు అందించిన అంబేడ్కర్ నిత్యస్మరణీయుడన్నారు. కార్యక్రమంలో మిషన్ సేవ్ కానిస్టిట్యూషన్ కన్వీనర్ మహమూద్, కార్యనిర్వాహక సంఘం అధ్యక్షుడు షేక్ రహ్మత్‌అలీ, అడ్వకేట్ అఫ్జలుద్దీన్ తదితరులున్నారు.

కారణజన్ముడు జేసుదాసు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఉజ్వల సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు జేసుదాసు జన్మదినం సందర్భంగా రవీంద్రభారతిలో అయ్యప్ప మహా పాదయాత్ర భక్తులకు అవార్డులు అందించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవాజ్ఞ శర్మ మాట్లాడుతూ.. కారణజన్ముడు జేసుదాసు అని కొనియాడారు. అంతకు ముందు గాయకుల గీతాలాపన ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రముఖ గురుస్వాములు కేశవ్, శివనర్సింహన్, నర్సింగ్‌రావు, సంస్థ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సిబ్బందికి ఉత్తమ సేవా అవార్డులు

గోల్కొండ: ఉద్యోగులందరు క్రమశిక్షణతో పని చేయాలని మెహిదీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ బీవీ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన డిపోలో పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్మికులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నమ్రత, ఏఈఈ మెకానికల్ ఎ.ప్రకాశ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజసేవకు 'వాసవి' కేంద్రం అంకితం

కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న దామోదర్‌గుప్తా

అబిడ్స్: సమాజ సేవకు వాసవి సేవా కేంద్రం అంకితమని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె.దామోదర్‌గుప్తా పేర్కొన్నారు. 52 సంవత్సరాలుగా వాసవి సేవా కేంద్రం సమాజంలో పేద ప్రజలకు అండగా నిలబడుతోందన్నారు. శుక్రవారం లక్డీకాపూల్‌లోని వాసవి సేవా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల సంబరాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, వాసవి సేవా కేంద్రం అధ్యక్షులు కె.రమేశ్, ఎ.రవికుమార్, కె.మల్లికార్జున్, ఇ.నరేంద్ర కుమార్, ఎన్.ప్రభాకర్ పాల్గొన్నారు.

ఈ ఏడాది కొత్త గనులు ప్రారంభం

మాట్లాడుతున్న డాక్టర్ జె.ఆల్విన్

నాంపల్లి: గణతంత్ర దినోత్సవం సందర్భంగా సింగరేణి భవన్‌లో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ జె.ఆల్విన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది 70 మిలియన్ల టన్నుల ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ ఏడాది మరో నాలుగు కొత్త గనులను ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత వృత్తి శిక్షణ ఇచ్చేందుకు ఆధునిక నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. గత నవంబరులో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా ఉద్యోగులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమానికి జీఎం (మార్కెటింగ్) దేవేందర్ అధ్యక్షత వహించారు.

యువకుల్లో దేశభక్తి మరింత పెరగాలి

కమిటీ సభ్యులతో గోల్కొండ ఏసీపీ, హిస్టరీ గైడ్స్

గోల్కొండ: యువకుల్లో దేశభక్తి మరింత పెరగాలని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు. శుక్రవారం గోల్కొండ కోటలో మైత్రీ కమిటీ సభ్యులు, హిస్టరీ గైడ్స్‌లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. యువకులు పీస్ కమిటీల్లో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోల్కొండ ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, మహ్మద్ హర్షద్, అబీద్ తదితరులున్నారు.

కోట గైడ్స్‌కు దుస్తుల పంపిణీ

గైడ్‌లకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: గోల్కొండ కోట లో హిస్టరీ గైడ్‌లుగా పనిచేస్తు న్న వారి సేవలు ఎంతో అమూల్యమైనవని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన గోల్కొండ హిస్టరీ గైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హిస్టరీ గైడ్స్‌కు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ హర్షద్ అహ్మద్, పాషాభాయ్, అమీరుద్దీన్ తదితరులున్నారు.

గురునానక్ హైస్కూల్‌లో..

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న అనురాధ రెడ్డి

బహదూర్‌పురా: కిషన్‌బాగ్‌లోని గురునానక్ హైస్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇంటాక్ కన్వీనర్ అనురాధ రెడ్డి పాల్గొని జెండావిష్కరణ చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రతినిధులు ప్రీతం సింగ్, సర్జన్ సింగ్, ప్రిన్సిపాల్ అహ్మద్ తదితరులున్నారు.